# నీ ఆలోచనలను క్రమబద్ధం చేసికొనడం

మన గత పాఠంలో, ప్రసంగ అంశాన్ని పరిశోధన చేసే పద్ధతులను వాటి విలువను పరీక్షించాం. తరువాత మెట్టు ఏమంటే – నీ పరిశోధనలో ఏరుకున్న ఆలోచనలను క్రమబద్ధం చేసికొనడం. క్రమబద్ధం చేసికొనడమంటే, నీ ఆలోచనలను నీవును నీ శ్రోతలును వెంటాడగలుగునట్టు తేటగాను, తార్కిక విధానంలోను పేర్చుకొనడమే. మంచి క్రమపద్ధతి, చెప్పడానికి నీవు సిద్ధపరచుకొన్నవాటిని గుర్తుచేసికొనడానికి సహాయపడగలగడం మాత్రమేగాక, నీ సందేశాన్ని వినే నీ శ్రోతలు గ్రహించగలగడానికి కూడా సహాయపడుతుంది. పాఠం తేటగాలేనప్పుడు, తికమక చేస్తున్నప్పుడు లేదా కాంప్లికేట్ చేయబడినప్పుడు, నీ శ్రోతలలోని సభ్యులు నీ ఆలోచనల మార్గాన్ని పోగొట్టుకుంటారు. మనస్సులు అటుయిటు తిరగడం ఆరంభించాయంటే, నీ ప్రసంగపు లైనుకు వారిని తిరిగి రప్పించడం కష్టమౌతుంది.

## మంచిగా క్రమబద్ధం చేయబడిన ప్రసంగానికి మూడు భాగాలుంటాయి

మంచి ప్రసంగానికి మూడు భాగాలుంటాయి. ఈ భాగాల్లో ప్రతి ఒక్కదాన్ని చూద్దాం:

1. పరిచయం: పరిచయంలో మూడు ప్రాథమిక ఉద్దేశాలేమంటే (1) నీవు ఏమి మాట్లాడబోతున్నావో దాన్ని గూర్చి శ్రోతలకు తెలియజేయడం, (2) అది ఎందుకు ప్రాముఖ్యమయ్యిందో వివరిస్తూ, అంశం మీద వినేవారి ఆసక్తిని రేకెత్తించడం. (3) వారి శ్రద్ధను రాబట్టడం. పరిచయం తరచుగా ఒక ఆసక్తిజనకమైన ఓ చిన్న కథ, ఒక వ్యక్తిగతమైన అనుభవం, లేదా ఒక ప్రస్తుతపు సంఘటనతో కూడియుంటుంది. వినువారి ఆసక్తిలోనికి అది ఏదో విధంగా చొప్పించి, నీవు చెప్పేదానిమీద వారి దృష్టి నిలిచేలా చేస్తుంది.

పరిచయం అనేది ప్రసంగంలో చాల ప్రాముఖ్యమైన భాగమైయుంటుంది, తమ జీవితంలో పోటీపడుతున్న సంఘటనల నుండి వారి మనస్సులనులాగి, నీ శ్రోతలను అది తగిన

సందర్భంలో పెడుతుంది. నీవు సిద్ధపరచుకొన్న ప్రసంగంలోనికి నీవు వారిని లాక్కోని రావడానికి, ప్రస్తుతానికి వారి మనస్సులో ఉన్న ప్రతిదానిని వారు మరచిపోయేలా నీవు చేయాలి. అయినా, ప్రసంగంలోని ఈ భాగము అయిదు నిమిషాలకంటే ఎక్కువ తీసికోకూడదు.

2. కాయం (విషయం): ప్రసంగం యొక్క కాయం (body) ఎటువంటిదంటే, అది (1) నీ ఉద్దేశాలను సఫలం చేయడానికి నీ ఆలోచనలను అది పెంచుతుంది, (2) నీ వర్తమానాన్ని అందిస్తోంది, (3) ప్రశ్నకు జవాబునిస్తుంది, (4) సమస్యలను పరిష్కరిస్తుంది, (5) దానికి సంబంధించిన లేఖన భాగాల భావాన్ని వివరిస్తుంది, లేదా (6) తెలుపబడిన నీ గురికి కావలసిన సమాచారాన్ని యిస్తుంది. అది సాధారణంగా రెండునుండి నాల్గు ప్రధానమైన విషయాలతో కూడియుంటుంది. అవన్నీ నీవనుకున్న గురివైపుకు నడుస్తాయి.

3. ముగింపు: ముగింపులో, నీవు నీ ప్రధాన విషయాలను (1) పునరావలోకనం చేస్తావు (అంటే గుర్తు చేస్తావ్), (2) నీవు చెప్పినదానినుండి కోరిన ముగింపులను లాగుతావు, (3) ఆచరించవలసిన వర్తింపులను చేస్తావు, (4) నీ శ్రోతలనుండి ఏ కార్యం చేయబడాలని ఎదురు చూస్తావో దాన్ని తెలియజేయి. అనేక ప్రసంగాలలో, ఏదో యొక రెస్పాన్స్ కొరకు పిలుపునిస్తూ, ఆహ్వానించడం జరుగుతుంది. పాఠం, దానియొక్క ఉద్దేశంమీద నీవు కోరే రెస్పాన్స్ (ఫలితం) ఆధారపడియుంటుంది. అది ఒకవేళ సువార్త సందేశమైతే, మారుమనస్సు పొంది సువార్తకు విధేయులయ్యేలా నీవు పిలువవచ్చు. ఎప్పుడు, ఎక్కడ బాప్తిస్మం జరుగుతుందో వివరించుతూ, నీవు జనులను బాప్తిస్మానికి ఆహ్వానించవచ్చు. వర్తమానానికి ఎలా రెస్పాన్స్ (బదులు) యివ్వాలో నిర్దిష్టమైన మాటల్లో చెప్పు.

ప్రసంగంలో సాధారణంగా ఉండే మూడు భాగాల్లో ప్రతి ఒక్కదాన్ని గూర్చి మార్షల్ కీబుల్ అనే ప్రసిద్ధిచెందిన సువార్తికుడు క్లుప్తీకరించి యిలా అన్నాడు: "నీవు ఏమి చెప్పబోతున్నావో దాన్ని గూర్చి వారికి చెప్పు, అప్పుడు నీవేమి చెప్పావో వారికి చెప్పు."

## కాయాన్ని అవుట్‌లైన్ చేయడం

ఎల్లప్పుడు కూడా ప్రసంగపు కాయాన్ని (body) మొదటిగా పెంచాలి; అప్పుడు వెనుకకు వెళ్లి పరిచయాన్ని ముగింపును తగిలించు (లేక చేర్చు) కాయాన్ని పెంచడానికి, తెల్ల కాగితంతో ప్రారంభించు. పేజీ పైభాగంలో నీ గురి ఏమో దాన్ని వ్రాసి, కోరిన మార్పులు చేసికొంటూ ఉండు. నీవు పరిశోధన చేసిన మెటీరియల్స్ గుండా వెళ్లి, ప్రత్యేకంగా నిలిచిన ఆలోచనలను కనుక్కో. దానికి సంబంధించిన నోట్సుకొరకు ఖాళీ వదలిపెట్టుతూ, వాటిని వ్రాసియుంచుకో. చెప్పబడిన ఉద్దేశాన్ని సూచించే విధానంలో ఆ ఆలోచనలు మాటలుగా పెట్టబడేలా చూడు.

ఉదాహరణకు, మన పఠనంలోని అయిదవ పాఠంలో చెప్పబడిన గురిని నీవు ఉపయోగించినట్లయితే, అది మన పాపక్షమాపణ యొక్క ఉత్సవం అని వివరించుతూ, సంఘం ప్రభురాత్రి భోజనంలో ఎక్కువ అర్థసహితంగా పాలు పొందేలా పురికొల్పడానికి నీవు వెదకుతున్నావన్న మాటే! నీ పరిశోధన యొక్క నోట్సుగుండా వెళ్లుతూ ఉండగా, పాపక్షమాపణ యొక్క ప్రాముఖ్యతను లేదా పాపక్షమాపణ ఎలా సాధించబడింది అనే దాన్ని నొక్కి చెప్పే ఆలోచనలకొరకు వెదకుతూ ఉండు. "క్షమించడమనేది దేవుని స్వభావం" అని చెప్పే ఆలోచనను

నీవు కనుగొనవచ్చు. మనలను క్షమించడానికిగాను దేవుడే మొదట పూనుకున్నాడని నీవు నొక్కి చెప్పవచ్చు. మనలను క్షమించాలని దేవుని హృదయంలో యోచన పుట్టకున్నట్టయితే, క్షమించబడుదుమన్న నిరీక్షణ మనకు కలిగియుండేదే కాదు.

నీవు (రీసర్చి) పరిశోధనా నోట్సుగుండా వెళ్లుతూ ఉండగా, "ఆయన మనలను క్షమించకముందు పాపమునకు పరిహారము చెల్లించవలసిందిగా దేవుని న్యాయం డిమాండ్ చేస్తుంది" అనే మరొక ప్రతిపాదనను నీవు కనుగొనవచ్చు. దేవుడు ప్రేమించే క్షమించే దేవుడైయున్నా, ఆయన న్యాయవంతుడైన దేవుడైకూడా ఉన్నాడని అది నొక్కి చెప్తుతోంది. పాపం శిక్షింపబడాలి, లేదా పాప క్రయధనం చెల్లించబడాలని న్యాయం కోరుతుంది.

ప్రత్యేకంగా నిలిచే మరొక ఆలోచన ఏదంటే – "దేవుడు మాత్రమే పాప క్రయధనం చెల్లించి, పాపక్షమాపణ సాధ్యం చేయగలడు" అనేది. మన పాప రుణాన్ని మనమే చెల్లించలేమని యిది బయలు పర్చుతోంది. అయితే యేసు క్రీస్తు అను తన కుమారునిద్వారా దేవుడు దాన్ని చెల్లింపననుగ్రహించాడు. విశ్వాసము విధేయతల ద్వారా మనము ఆయనకు లోబరచు కొన్నప్పుడు ఆయన మరణము మన పాపక్షమాపణను సాధ్యంచేసింది. గనుక మనము ప్రభురాత్రి భోజనాన్ని తీసికొనేటప్పుడు, ఆయన మరణం ద్వారా సాధ్యపరచబడి పాపక్షమాపణను కొనియాడుతున్నాం.

ప్రత్యేకంగా నిలిచిన ఈ మూడు ఆలోచనలు మన ఉద్దేశాన్ని నెరవేర్చుకొనడానికి ఉపయోగ పడవచ్చు. అవి ఆ క్రమంలోనే రాకపోవచ్చు; అయితే ఆ తార్కిక క్రమంలో అవి అమర్చబడవలసి యుంది. ఎందుకంటే క్షమించే దేవుని స్వభావంనుండి సిలువపై క్రీస్తు మరణం వరకు నడిచే తార్కిక క్రమం అదే. ప్రాథమిక ఆలోచనలను వేరుచేయగనే, వాటిని తార్కిక క్రమంలో అమర్చు. భూమి మీదనుండి మెట్లు బిల్డింగ్ మీదికి వెళ్లురీతిని పునాదిగానున్న ఆలోచననుండి శిఖరాగ్రపు ఆలోచనవరకు నీవు అభివృద్ధిపొందుతూ పోవచ్చు. అతి ప్రాముఖ్యమైన మూడు లేక నాల్గు ఆలోచనలను నీవు గుర్తింపవచ్చు. వాటిలో కొంత తక్కువ ప్రాముఖ్యమైనదాన్ని మొదట్లోపెట్టి అన్నిటికంటే అతి ప్రాముఖ్యమైన దానిని కడాపట ఉంచి మిగిలిన వాటిని మధ్యలో అమర్చవచ్చు. అతి ప్రాముఖ్యమైన పాయింట్ మొదట్లోగాని, మధ్యలోగాని ఉంచితే కడాపటి దశలో నీ శ్రోతలను నీవు పోగొట్టుకోవచ్చు గనుక అతి ప్రాముఖ్యమైన దాన్ని చివరిలో ఉంచుకోవాలి.

ఇలా క్రమంగా చేసే అమరికను అవుట్‌లైనింగ్ అని అంటారు. ఏది చెప్పాలి ఏది చెప్పకూడదు అనేది నిర్ణయించడానికి యిది నీకు సహాయపడుతుంది. నీ ప్రసంగ కాయం (body) యొక్క అవుట్‌లైన్ అస్థిపంజరం ఈ క్రింది విధంగా కన్పిస్తుంది:

I. తొలి మెయిన్ పాయింటు
   A. సబ్ పాయింట్
   B. సబ్ పాయింట్
II. రెండవ మెయిన్ పాయింటు
   A. సబ్ పాయింట్
   B. సబ్ పాయింట్

III. మూడవ మెయిన్ పాయింటు

A. సబ్ పాయింట్

B. సబ్ పాయింట్

నీవు ఎక్కువ మెయిన్ పాయింట్స్ మరియు ఎక్కువ సబ్ పాయింట్సును చేర్చవచ్చుననుకో. నాల్గునుండి ఆరు మెయిన్ పాయింట్సు (IV, V, VI) అన్ని సబ్‌పాయింట్స్ (C, D, E) ఉండడం సాధారణం కాకుండపోయింది లేదు. సబ్ పాయింట్స్ క్రింద పాయింట్స్ లేక ఉదాహరణల పరంపరలు (1, 2, 3) మరియు వీటి క్రింద యితర పాయింట్సు (a, b, c) నీవు యింకా కలిగియుండవచ్చు. అయినా, నీ అవుట్‌లైన్ ఎంత తేలికగా చిన్నగా, ఎంత క్లుప్తంగా ఉంచుకోవాలనేది నీ మనస్సులో ఉండాలి. అది ఎంత చిన్నగా ఉంటే అంత తేలికగా జ్ఞాపకం ఉంచుకోవచ్చు. మరియు నీవును నీ శ్రోతలును దానిని అంత సులభంగా వెంటాడవచ్చు. నేను కొన్ని సార్లు 1, 2, 3లను కలిగియుంటాను, కాని అంతకు మించి చాలా అరుదుగా నా అవుట్‌లైన్సు పెంచుతాను. అంత వివరాలతో కూడిందైయుంటే, నీ అవుట్‌లైన్‌లో నీవు తప్పిపోయే అవకాశముంటుంది.

ఈ విధానాన్ని నీవు ముగించిన తరువాత, నీ పరిశోధనలోనుండి నీ ప్రసంగంలో నీవు ఏమి ఉపయోగించాలని తలంచావో నీవు లాగివేసే ఉంటావు. మిగిలిన దానిని ఈ సమయంలో ఉపయోగించబోవు. నీ పరిశోధనా నోట్సును తగిన అంశం క్రింద భవిషత్ రిఫరెన్సు కొరకు భద్రపరచి ఉంచుకో.

## నీ ఆలోచనలను అమర్చుకొనడం

ఈ సమయంలో, ఏ పద్ధతికి చెందిన ఆలోచనా అమరికను నీవు ఉపయోగిస్తావో నీవు నిర్ణయించుకోవాలి. పాఠాలు అనేక విధములైన మార్గాల్లో అమర్చుకోవచ్చు. కొన్ని ప్రసంగాలు ఒక విధమైన అమరికకు అనుకూలంగా ఉంటాయి. మరికొన్ని మరొక విధానానికి అనుకూలంగా ఉంటాయి. కొన్ని ఒక దానికంటే ఎక్కువైన మార్గాల్లో అమర్చుకునే వీలుంటుంది. నీ ఆలోచనలు ఏ అమరికకు అనుకూలంగా ఉంటాయో పరీక్షించాలని నీవు కోరవచ్చు.

1. ప్రశ్న – జవాబు. నీవు ఒక ప్రశ్నకు జవాబు చెప్పుతున్నట్టయితే, నీ అమరిక నీకు చాలా బాగా తగియుంటుంది. ఈ సందర్భంలో, నీ ఉద్దేశము ప్రశ్నారూపంలో చెప్పబడుతోంది. మొదటి మెయిన్ పాయింట్ ప్రశ్నయైయుంటుంది. సబ్ పాయింట్స్ ప్రశ్నను వివరించేవైనా అయ్యుంటాయి లేదా వివిధములైన చిన్న పాయింట్స్‌గా విడగొట్టేవిగానైనా అయ్యుంటాయి. రెండవ మెయిన్ పాయింట్ జవాబైయుంటుంది. సబ్ పాయింట్స్‌లో ప్రతిఒక్కటి సబ్‌పాయింట్స్‌కు జవాబిస్తూ ఉంటాయి.

2. సమస్య – పరిష్కారం. ఈ అమరిక ప్రశ్న – జవాబు అమరికను పోలియుంటుంది. మొదటి మెయిన్ పాయింట్లో యిది సమస్యను ప్రతిపాదిస్తుంది, దానికి పరిష్కారం రెండవ మెయిన్ పాయింట్లో యిస్తుంది.

3. లేఖన భాగానికి సంబంధించినది. నీ అంశాన్ని వివరించే బైబిలు వచనాల భాగంతో

ఈ లేఖన సంబంధమైన అమరిక ప్రారంభమౌతుంది. మరియు ఆ లేఖన భాగమే నీ ఆలోచనలకును అవుట్‌లైన్‌కును ఆధారమైయుంటుంది. దీనినే సాధారణంగా వివరణతోకూడిన ప్రకటనయని అంటారు. ఈ టెక్‌నిక్‌తో, లేఖన భాగములో గుప్తమైయున్న సత్యాన్ని "యితరులు చూచేలా" చేస్తావు. నీకు ఎక్కడ సాధ్యమైతే అక్కడ ఈ అమరికను ఉపయోగించుతూ ఉండమని నేను సిఫారసు చేస్తున్నాను. బైబిలుచే మాట్లాడించే పద్ధతే యిది. ఉదాహరణకు, బాప్తిస్మం గూర్చి బైబిలు ఏమి బోధిస్తుందో నీవు ఉపదేశించుకో గోరినట్లయితే, రోమా 6:3–7వంటి లేఖన భాగాన్ని నీవు ఎన్నుకొని, లేఖనం చేతనే బైబిలును వివరించనిమ్ము.

4. అంశానికి సంబంధించినది నీకు అక్కరగా ఉన్న దాన్ని గూర్చి తెలియజేసే ఒక అంశాన్ని ఎన్నుకునేదే అంశానికి సంబంధించిన అమరికయైయుంది. బాప్తిస్మమును గూర్చి బైబిలు ఏమి చెప్తుతుందో బోధించడానికిగాను, "బైబిలు బాప్తిస్మమనగానేమో ఉపదేశించుట" అనే అంశాన్ని నీ ఉద్దేశంగా ఉంచుకొని, బైబిలు బాప్తిస్మాన్ని వివరించే ఆయా లేఖన భాగాలను సమకూర్చవచ్చు.

5. స్వీయ చరిత్రకు సంబంధించిన. బైబిలు వ్యక్తులను గూర్చి చదవడానికి కొన్ని పాఠాలు అనుకూలంగా ఉంటాయి. ఒక వ్యక్తి యొక్క జీవితగాధను తెలియజేసి, అతని జీవితంలోనుండి విలువైన పాఠాలను లాగే పద్ధతే యిది. అబ్రాహాము జీవితగాధలోని ఒక భాగంనుండి ఎత్తి విశ్వాసాన్ని గూర్చి నీవు ఉపదేశింపవచ్చు. పేతురు గాధనుండి మారుమనస్సు అనే విషయాన్ని నీవు బోధించవచ్చు. "కథ చెప్పడం" అనే పంథాలో సాధారణంగా వినేవారి శ్రద్ధను బాగా ఆకర్షించవచ్చు. మరియు వెంటరావడానికి అది సులభంగా ఉంటుంది.

6. పురోగమనపు ఆలోచన. ముందుగా "ప్రభువురాత్రి భోజనం" చర్చనీయాంశం మీద ఈ పాఠంలోను గత పాఠంలోను మనం ఉదహరించిన అమరిక యిదే. ఒక పాయింట్ యొక్క ఆరంభదశనుండి, దానియందలి ఉద్దేశం సఫలమయ్యేవరకు నీ ఆలోచనలు "మెట్లు ఎక్కినట్టు" తార్కికంగా నడిచేదానితో యిది కూడియుంటుంది. ఈ పద్ధతిని తక్కిన ఏ అమరికల్లోనైనా ఉపయోగించవచ్చు. అమరికకు నీవు అనుసరించే పద్ధతి ఏదైనప్పటికిని నీ ఆలోచనలు పురోగమనపు క్రమంలో అమర్చుకోవాలి, నీ చివరి గమ్యం వైపుకు క్రమంగా జరుగుతూ ఉండాలి.

## పరిచయం, ముగింపులను తగిలించడం

నీ ఉపన్యాసం యొక్క కాయం (body) అవుట్‌లైన్ చేయబడిందంటే, నీవు వెనుకకువెళ్లి పరిచయాన్ని, ముగింపును చేర్చడానికి నీవు సిద్ధంగా ఉన్నావన్న మాట. నీవు అవుట్‌లైన్ చేస్తుండేటప్పుడు ప్రతి విషయంలో నీ ఉద్దేశాన్ని మనస్సులో ఉంచుకో. నీ ప్రధాన ఉద్దేశాల్లో ప్రతిఒక్కటి నీ పరిచయానికి, ముగింపుకు మెయిన్ పాయింట్స్‌గా పనిచేయవచ్చు. నీ అవుట్‌లైన్ ఈ క్రింద చూపబడిన దానిని పోలియుండవచ్చు:

పరిచయం:

A. అంశాన్ని పరిచయం చేసి నీ ఉద్దేశాన్ని చెప్పు
B. అది ఎందుకు అవసరమయ్యిందో వివరించుతూ, ఆసక్తిని రేకెత్తించు.

C. శ్రద్ధను రాబట్టు. ఒక కథగాని, లేక దానికి సంబంధించిన యొక వ్యక్తిగతమైన అనుభవాన్నిగాని తెలియజెప్పు.

ముగింపు:

A. మెయిన్ పాయింట్సు రివ్యూచేయి (జ్ఞప్తి చేయి)
B. కోరుకున్న ముగింపులను లాగు. నీవు చెప్పిన దానిలోనుండి నీ శ్రోతలు ఏ నిర్ణయాలకు రావాలని నీవు కోరతావ్?
C. ఆచరణ యోగ్యమైన వర్తింపులను చేయి. శ్రేష్ఠమైన క్రైస్తవ జీవితాన్ని అనుసరించేలా ఈ వర్తమానం నీ శ్రోతలకు ఎలా సహాయపడుతుందో వివరించు.
D. నీ సందేశానికి జవాబుగా నీ శ్రోతలలోనుండి నీవు ఏమి ఎదురుచూస్తున్నావో వివరించు.

## ముగింపు

దేవుని వాక్యపు ఫలభరితమైన వర్తమానికుడు కావాలంటే ఎక్కువ సమయము, సిద్ధపాటు అవసరం. సమర్పణతోను కష్టించి పనిచేయడంద్వారాను దేవుని సందేశానికి మనం మార్గములైయుంటాం. నీ వర్తమానాన్ని సిద్ధపరచుకొనడం అనే కార్యక్రమంలోనికి చెప్పుకోదగినంత పని యింతకుముందుగనే జరిగింది. అయితే నీవు యింకా దాన్ని ముగించలేదు. ఎక్కువ పని యింకా మిగిలియుంది. ప్రకాశవంతంగా చేయడం, వర్తమానాన్ని తేటపరచడం ఎలాగో తరువాత మనం ఆలోచన చేద్దాం.